
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం 6
అక్టోబర్ 2024



# మధిర -అంబర్ పేట రోడ్లో పొంచి ఉన్న ప్రమాదం

**ప్రమాదకరమైన రోడ్డు వలన పలు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు.**

**ఆదమరిస్తే అంతే సంగతులు ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి మరమ్మత్తులు నిర్వహించాలని కోరుతున్న ప్రజలు.**



**మధిర అక్టోబర్ 5 ప్రజా జ్యోతి**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డ్ అంబారుపేట కు వెళ్ళవలసిన రహదారి మొన్న కురిసిన భారీ వర్షాల కారణంగా మధిర పెద్ద చెరువు అలుగు ప్రాంతంలో రోడ్డు మొత్తం కోతకు గురై భారీ గోతులు ఏర్పడ్డాయి. ఆ మార్గం గుండా అంబర్పేట, నిదానపురం, మాటూరు పేట గ్రామాలకు ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రిపూట కొంచెం ఆదమర్చిన, ఆ మార్గం గుండా కొత్త వారి ప్రయాణించిన భారీ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, ఈ విషయాన్ని అధికారులు గుర్తించి ప్రమాదాలు జరగకముందే ప్రమాద నివారణ చర్యలో భాగంగా ఈ రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించాలని కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ , సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వెంటనే మరమ్మత్తులు నిర్వహించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఖో-ఖో పోటీలలో రాష్ట్రానికి ద్వితీయస్థానం




**జాతీయస్థాయిలో తెలంగాణ సత్తా**

**రాష్ట్ర ఖో-ఖో జట్టు కోచ్ శ్రీదేవి**

**అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి**

# ఖమ్మంలో నిమ్స్ తరహాలో హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఉచిత మెడికల్ క్యాంపుకు యువ డాక్టర్ల సహకారం ఎల్లప్పుడూ వుంటుంది .**

**ఇండస్ హాస్పిటల్స్ డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి**

**ఖమ్మం అక్టోబర్ 5 ప్రజా జ్యోతి**

మూడు రాష్ట్రాల నుంచి ఆరోగ్య చికిత్సలు కోసం వేలాదిమంది పేదలు ఖమ్మం వస్తుంటారని, వారికి మెరుగైన వైద్యం కోసం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో నూతన హాస్పిటల్ నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. బిపి, షుగర్, చెవి ముక్కుగొంతు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రముఖ ఇండస్ హాస్పిటల్స్ డాక్టర్లు అల్లంపాటి రమేష్ రెడ్డి, దినేష్ కుమార్ రెడ్డి, గుర్రం వినీల్, మెడికల్ క్యాంపు రెగ్యులర్ డాక్టర్లు రావిళ్ళ రంజిత్, కొల్లి అనుదీప్, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు , మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ లు చాలా ఖాళీగా వున్నాయని, గుండె పరీక్షలు నిర్వహణకు రెగ్యులర్ డాక్టర్లు ను ఏర్పాటు చేయాలని డిమాండ్







చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రోగాలకు సిబ్బందిని, డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా విష జర్వలు పెరిగాయని, జిల్లా మంత్రులు, అధికారులు కేవలం మాటలకే పరిమితం కాకుండా తగిన వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందాయి అని ఈ నేపథ్యంలో నిమ్స్ తరహాలో హాస్పటల్ ను ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు ఈ మెడికల్ క్యాంపులో కల్పిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ , వై శ్రీనివాసరావు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు పి ఝాన్సీ, శివనారాయణ, వాసిరెడ్డి వీరభద్రం, నాగేశ్వరరావు , గుమ్మడి బిక్షం, పి వాసు, పి కృష్ణారావు,టి వెంకట్రావు , వి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున:ప్రారంభం





## పరిశీలించిన తుంబూరు దయాకర్ రెడ్డి

పాలేరు అక్టోబర్ 05 ప్రజా జ్యోతి: ఖమ్మం రూరల్ మండల మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున ప్రారంభం అయ్యాయి. ఆ పనులను కొబ్బరికాయ కొట్టి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పునః ప్రారంభించారు. అనంతరం పెండింగ్ పనులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, డైరెక్టర్ పంతులు నాయక్, మద్ది మల్లా రెడ్డి, మౌలానా, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కె.వి. చారి, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, నల్లపునేని కౌశిక్, గురునా రాయణ, అంజయ్య, బాణోతు కిశోర్ నాయక్, ఆరెంపుల రామయ్య, బాణోతు హరి, వెంకట నారాయణ, గుడిచుట్టు వెంకన్న తదితరు లున్నారు. తదనంతరం వార్తా కార్యాలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జివిమాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

పాలేరు అక్టోబర్ 05 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో గల ప్రభుత్వ మరియు జలగం వెంగళరావు ప్రైవేటు జూనియర్ కళాశాలలో శనివారం నాడు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అక్టోబర్ 6 తారీకు నుండి 13వ తారీకు వరకు దసరా సెలవులు ఉన్నందున ఈ సందర్భంగా ఆయా కళాశాలలో విద్యార్థులు బతుకమ్మలను ఏర్పాటు చేసి ఆటపాటలతో సంబరాలు నిర్వహించి వేడుకలు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్య అతిథులుగా భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు సిబ్బంది పాల్గొనగా జలగం వెంగళరావు జూనియర్




కళాశాలలో నిర్వహించిన వేడుకల లో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని సంబరాలు నిర్వహించారు.

# ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు





## దుర్గమ్మ వేడుకలలో అమ్మవారు అన్నపూర్ణ రూపంలో దర్శనమిచ్చారు.

ఖమ్మం అక్టోబర్ 05 ప్రజా జ్యోతి: ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ లోని ఉమెన్స్ కాలేజీ సమీపంలో మెగా డైమండ్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు .ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు , 3 టౌన్ ఏరియా కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్‌లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణను లాంఛనంగా ప్రారంభించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మ తల్లిని ప్రజలు అధిక సంఖ్యలో దర్శించుకుంటున్నారని , దేవీ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకుంటే జీవితం తరిస్తుందని భక్తుల నమ్మకమని తిలక్ తెలిపారు. అమ్మవారి పూజలలో భక్తకోటి అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారని తిలక్ తెలిపారు . దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ఆయా రోజుల్లో ప్రత్యేక అలంకరణలతో దర్శనమిస్తారని భక్తులు ఆయా రోజుల్లో అమ్మ వారిని దర్శించుకుని అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలన్నారు పవన్ శర్మ అయ్యగారు . కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు గూడెపు నాగరాజు పిల్లుట్ల వెంకన్న కన్నన్ సర్వన్ సీతారం సత్యసాయి కుమ్మరి కుంట్ల వంశీ నూనె లక్ష్మీ కాంతారావు అర్వపల్లి నవీన్ కుమార్ గంధం సాయిరాం గరిడేపల్లి రాజేష్ వెలిశాల కార్తీక్ పవన్ యాదవ్ బలరాం యాదవ్ వై రమేష్ కోయపల్లి తారక రామ్ నున్న సాయి జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ట్రయత్లాన్ కి జ్యోతిభాపూలే గురుకుల విద్యార్థి విఘ్నేష్ ఎంపిక



పాలేరు అక్టోబర్ 05 ప్రజా జ్యోతి: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో అసోసియేషన్ గేమ్స్ అండర్ -14 విభాగంలో ట్రయత్లాన్ క్రీడాంశంలో ఖమ్మం జిల్లా,కూసుమంచి మండలం నాయకన్ గూడెం మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల పాఠశాల విద్యార్థి విఘ్నేష్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి హన్మకొండలో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనాడు.ఆర్సీవో భ్యూలారాణి, డీసీవో జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ మల్లయ్య, ఏటీపీ లలిత,డిప్యూటీ వార్డెన్ శేషగిరి, పీఈటీ బ్రహ్మాచారి ఉపాధ్యాయ బృందం విద్యార్థి విఘ్నేష్ కి అభినందనలు తెలిపారు.

# ఎంపీ రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం



## బావమరిది నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి తట్టుకోలేకపోయిన రామసహాయం

ఖమ్మం అక్టోబర్ 05 ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం అయ్యారు. స్వయానా బావమరిది కావడంతో ఆయన మృతిని తట్టుకోలేక పోయారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో నరేష్ రెడ్డి మృతదేహానికి ఎంపీ నివాళులు అర్పించారు. ఆర్ఆర్ఆర్ తో పాటు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నరేష్ రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు.

## ఘనంగా వెంకటస్వామి (కాకా) 85వ జయంతి వేడుకలు




ఖమ్మం అక్టోబర్ 05 ప్రజా జ్యోతి : స్వాతంత్ర్య సమర యోధుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 85 వ జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఖమ్మం నగరం రేవతి సెంటర్ లో ఆ మహానాయకుడికి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడిగా, సింగరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా వెంకటస్వామి ఎనలేని సేవలు అందించారని దామళ్ల సత్యం ఆయన సేవలు కొనియాడి స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కన్వీనర్ దామళ్ళ సత్యం, ప్రెసిడెంట్ పెరం మల్లయ్య , అధికారప్రతినిధి గొట్టెముక్కల శ్రీను,మహిళా అధ్యక్షురాలు కొమరబత్తిన కాంతమ్మ, రాజు వెంకట్, రాములు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రేపు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




ఖమ్మం అక్టోబర్ 5 ప్రజా జ్యోతి : ఇజ్రాయిల్ పాలస్తీనాపై జరుపుతున్న దాడులకు నిరసనగా ఈనెల ఏడున సోమవారం ఖమ్మంలో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు వామపక్షాల నేతలు తెలిపారు. వాయుపక్షాల సంయుక్త సమావేశం కనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో పాత కలెక్టరేట్ ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి జెడ్డి సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించారు. ఇజ్రాయిల్ ఏరపక్ష దాడులకు పాల్పడుతూ యుద్ధోన్మాదంతో వ్యవహరిస్తుందని వేలాది మంది ప్రాణాలను బలిగొంటుందని వారు కలిపారు. గాజాపై ఏడాదిగా యుద్ధం చేస్తూ భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తుందని వారు తెలిపారు. వెంటనే ర్రాయిల్ యుద్ధం ఆపాలని పశ్చిమ ఆసియా దేశాలలో శాంతిని పునరుద్ధరించేందుకు ఇజ్రాయిల్ సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి యున్న నాగేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) మాడ్లైన్ నాయకులు అవుల వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ నాయకులు రాజేంద్రప్రసాద్, సిపిఐ నాయకులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, సీపీఎం నాయకులు వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వేను పరిశీలించిన ఉన్నతాధికారులు

**గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలోని ఫ్యామిలీ డిజిల్ కార్డ్ అధికారులు నిర్వహిస్తున్న కుటుంబ వివరాల నమోదు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితొ కలిసి సిఎంఓ జాయింట్ సెక్రటరి సంగీత సత్యనారాయణ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సిఎంఓ జాయింట్ సెక్రటరి మాట్లాడుతు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ఇంప్లిమెంటేషన్ చేయడానికి అర్బన్, రూరల్ లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన కుటుంబ వివరాలను అత్యంత పారదర్శకంగా ఏ ఓక్క ఇంటిని కూడా మరిచిపోకుండా సర్వే జరపాలని సూచించారు. ఈ వివరాల కోసం కుటుంబాలకు వెళ్ళినప్పుడు కుటుంబంలోని అందరి వివరాలు కరెక్ట్ గా ఉన్నాయో చుసుకుని ఒకవేళ కుటుంబంలో సభ్యులను చేర్చడం కానీ తీసివేయడం కాని జరిగితే వారి వివరాలను సపరేటు రాయడం తో పాటు మహిళను కుటుంబ పెద్దగా డిజిటల్ కార్డు మంజూరు చెయ్యడం జరుగుతుంది. ఈ మొత్తం సర్వే అక్టోబర్ 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు 5 వర్కింగ్ డేస్ లలో నిర్వహిస్తున్నట్లు ఇప్పటివరకు జిల్లాలో దాదాపు 80 శాతంపైగా సర్వే పూర్తయినట్టు మిగతాది త్వరగా పూర్తిచేసి సర్వే రిపోర్ట్ ను పై స్థాయిలోకి పంపిస్తామని తెలియజేశారు. వీరి వెంట ఆర్డిఓ బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్లు, సర్వే సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## దేశంలోనే సీనియర్ రాజకీయ నేతల్లో ఒకరిగా నిలిచిన కాకా

**-మంథనిలో ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**మంథని :** దేశంలోనే సీనియర్ రాజకీయ నేతల్లో గడ్డం వెంకటస్వామి (కాకా) ఒకరని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి, పెద్దపల్లి

# దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ఖమ్మం అక్టోబర్ 5 ప్రజా జ్యోతి : నేడు సారధి నగర్ ఎప్.సీ.ఐ గోడౌన్ ప్రాంతంలో దేవి నవరాత్రోత్సవాల ప్రధమ వార్షికోత్సవం సందర్భంగాశ్రీ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, నిర్వహించడం జరిగింది.ఈ అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 48 డివిజన్ కార్పొరేటర్ తోటా గోవిందమ్మ రామారావు దంపతులు పాల్గొని వారు మాట్లాడుతూ మహిమ గల అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ రూపాలలో దర్శనమిస్తున్న అమ్మవారి కృపాకటాక్షములు ప్రజలందరిపై ఉండాలని మనందరికీ ఉండాలని ఆ దిశగా అమ్మవారినివేడుకొని అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, నరేష్,రాజు,సునీల్ ఉత్సవ కమిటీ సభ్యులుకృష్ణకుమారి, శ్రావణి,



ఉమా, రూపా దేవి, అనిత స్రవంతి, కృష్ణవేణి కవిత తదితర మిత్రులు పాల్గొన్నారు.

# చాపల చెరువులో సున్నం వాడటం వల్ల కలిగే లాభాలు పై మత్స్యకారులకు అవగాహన శిక్షణ తరగతులు





## డాక్టర్ ఎం శ్యామ్ ప్రసాద్ సీనియర్ శాస్త్రవేత్త

పాలేరు అక్టోబర్ 5 ప్రజా జ్యోతి : మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వారి ఆర్థిక సహకారంతో, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ బదిలీ క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ చేపలతో తయారు చేసే విలువ ఆధారిత ఉత్పత్తుల వల్ల మత్స్య రైతులకు మరింత లాభాలు సమకూరుతాయని అందుచేత ఈ విలువ ఆధారిత చేపల ఉత్పత్తులను తయారు చేసే విధానాన్ని ప్రతి ఒక్క మత్స్యకారులు తప్పకుండా నేర్చుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల చెరువులలో సున్నం వాడకం వల్ల కలిగే లాభాలను గురించి తెలంగాణ మత్స్య రైతులకు వివరించి క్షేత్రస్థాయిలో వారి చేతుల మీదుగా చేపల చెరువులలో సున్నం (అగ్రికల్చర్ లైమ్)చల్లించారు.అదేవిధంగా శానిటైజర్లైన బి. కె. సి., బ్రోమిన్ అయోడిన్ ఉపయోగాల గురించి కూడా మత్స్య రైతులకు వివరించి వారి చేత క్షేత్రస్థాయిలో చేపల చెరువులలో చల్లించారు. జి. శ్రీనివాసరావు, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ ఆత్మ, అశ్వరావుపేట డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాట్లాడుతూ నాణ్యమైన చేప పిల్లలను ఎంపిక చేసుకునేటప్పుడు తీసుకోవలసిన మెలకువలను గురించి, చేప పిల్లలను రవాణా చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో మత్స్య రైతుల చేత సీడ్ ప్యాకింగ్ను చేసి చూపించారు .కుమారి జి. చాముండేశ్వరి, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్, ఖమ్మం జిల్లా గారు క్షేత్రస్థాయిలో మత్స్యకారుల యొక్క స్వహస్తాలతో చేపల యొక్క వివిధ రకాలైన విలువ ఆధారిత పదార్థాలను(ఫిష్ ఫింగర్స్, ఫిష్ బాల్స్, ఫిష్ బర్గర్స్, ఫిష్ కట్లెట్స్, ఫిష్ స్పైరల్స్) తయారు చేయించి చూపారు. ఎన్.లావణ్య మాట్లాడుతూ చేపలు రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్యకారుల చేత చేపల రొయ్యల పచ్చళ్ళను వారి స్వ హస్తాలతో తయారు చేయించి చూపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా సహకార సంఘం నుంచి మత్స్యకారులు సుమారు 25 మంది పాల్గొన్నారు.



# ఖో-ఖో పోటీలలో రాష్ట్రానికి ద్వితీయస్థానం





## జాతీయస్థాయిలో తెలంగాణ సత్తా
## రాష్ట్ర ఖో-ఖో జట్టు కోచ్ శ్రీదేవి
## అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్ 5 ప్రజా జ్యోతి : జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖో-ఖో పోటీలలో తెలంగాణ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని సత్తా చాటారు. జార?ండ్ రాష్ట్రం లోని సిండేగా జిల్లాలో అల్బర్ట్ ఎక్క స్టేడియం నందు సెప్టెంబర్ నెల 28 నుండి 34వ జాతీయ సబ్ జూనియర్ ఖో-ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ ఖో-ఖో జట్టు అద్భుతంగా రాణించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని తెలంగాణ కీర్తిని జాతీయ స్థాయిలో ఇమిడింపచేశారు. సత్తుపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చీకటి శ్రీదేవి తెలంగాణ జట్టుకు వ్యాయామ దర్శకురాలుగా, మేనేజర్ గా ముందుండి జట్టు నడిపించారు. జాతీయసాయిలో క్రీడాకారుల విజయాన్ని అభినందిస్తూ దూదిపాల యోజిత జ్ఞాపకార్థం జట్టులో ప్రతి క్రీడాకారునికి చీకటి శ్రీదేవి నగదు బహుమతి అందజేశారు. ఈ క్రమంలో చీకటి శ్రీదేవికి తెలంగాణ రాష్ట్ర ఖో-ఖో అసోషియేషన్, ఖమ్మం జిల్లా ఖో-ఖో అసోషియేషన్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయులు, పలువురు క్రీడా ప్రముఖులు అభినందనలు తెలిపారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తెలంగాణ జట్టు ద్వితీయ స్థానం సాధించడానికి కారణమైన మన సత్తుపల్లి ముద్దుబిడ్డ చీకటి శ్రీదేవి అని కొనియాడారు. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదు వుతున్న లోకేష్ ఈ జట్టులో సభ్యుడుగా ఉండటం మనకు గర్వకా రణమని అన్నారు. జాతీయ జట్టులో ఖమ్మం జిల్లా నుండి అత్యధికమంది క్రీడాకారులు జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఖో-ఖో క్రీడాకారులకు తమ స్థాయిలో సకల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పలువురు రాజకీయ నాయ కులు, క్రీడాభిమానులు చీకటి శ్రీదేవికి, జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారు.

# డాక్టర్ బిందు డెంటల్ కేర్ హాస్పిటల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం అక్టోబర్ 05 ప్రజా జ్యోతి: ఖమ్మం లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిందు డెంటల్ కేర్ హస్పిటల్ని చీఫ్ గెస్ట్ గా హాజరై రిబ్బెన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ మాట్లాడుతూనూతనంగా ప్రారంభించిన దంత వైద్యశాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి వైద్యాన్ని అందించాలని మీ యొక్క వ్యాపార అభివృద్ధి అంచలంచలాగా ఎదగాలని ఆస్పటల్ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ యాజమాన్యం సిబ్బంది వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించిన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్









వైరా అక్టోబర్ 5 ప్రజా జ్యోతి : వైరా నియోజకవర్గంలోని సింగరేణి మండలంలోని లావుడా తండా లో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజాలు చేసి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం లవుడ్య రంజిత్ నాయక్, గూగులోత్ బద్యా నాయక్ కుటుంబాల పరామర్శగుట్టకిది గుంపు గ్రామానికి చెందిన ఉండ సూర్య నారాయణ- సుగుణ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమదము లో మరణించగా వారి పిల్లల ను పరామర్శించి దైర్యం చెప్పారు .అప్పుయిగూడెం గ్రామం లో ఇటీవల అనారోగ్యం తోనీ మరణించిన చింత సుదర్శన్ తల్లిదండ్రులను ఓదార్చి పరామర్శి ంచినరుఅలీ యతండా లో ధారావత్ రమేశ్ గారు ప్రమాదానికి గురి కగావారిని పరామర్శించినరు.సీతారాంపురం గ్రామంలో గుండ్ల రాములు గారీ కుటుంబాన్ని పరామర్శించినరుకొత్తూరు తండాలో ఇటీవల విద్యుత్ శాక్ తో మరణించిన దారావత్ హాత్తిరా కుటుంబలను పరామర్శించినరు.ఈ కార్య క్రమాలలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు పగాడాల మంజుల,మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు,బానోత్ రామ్మూర్తినాయక్, భీముడు,మల్లెలనాగేశ్వరరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, సొసైటి డైరెక్టర్ లు అడ్డగౌడఐలయ్య బానోత్ హీరాలాల్, మండల నాయకులు దారావత్ భద్రు, పెద్దబోయిన ఉమాశంకర్, బానోత్ రాందాస్, బొల్లా రమేశ్, %ం%.నాగులు, భావుసింగ్, వినోద్ నాయక్, రామచందర్, ఈర్య,గోపాల్, కడియల సుధాకర్,, హాచ్చు తది తరులు పాల్గొన్నారు.

# అప్పనంగా ఖబరస్తాన్  కు ప్రభుత్వం స్థలం కేటాయిస్తాం అంటే చూస్తూ ఊరుకోం .




## నంబూరి రామలింగేశ్వర రావు
## బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్

సత్తుపల్లి అక్టోబర్ 05 ప్రజా జ్యోతి: సత్తుపల్లి పట్టణంలో ఉన్న అర్బన్ పార్కులో ఖబరస్తానకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తామంటే చూస్తూ ఊరుకోమని ఖమ్మం బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలి ంగేశ్వర రావు  హెచ్చరించారు. సత్తుపల్లి పట్టణంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి  ముస్లింల మెప్పు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదీనంలో ఉన్న సింగరేణి స్థలాన్ని ఖబ రస్తాన్ కు  కేటాయించాలని ఖమ్మం కలెక్టర్ ని కోరటం హాస్యా స్పదమన్నారు. ముస్లిముల మీద అంత ప్రేమ ఉంటే తమ సొంత స్థలాన్ని ఖబరస్తాన్ కు కేటాయిస్తే తమకు అభ్యంతరం లేదని వారన్నారు .అంతేగాని అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా తమకు ఏ అధికారం ఉందని ఎమ్మెల్యే కేటాయించాలని కోరారన్నారు. సత్తుపల్లి ప్రజలకు ఉపయోగపడే అర్బన్ పార్క్ స్థలు కేటాయిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందన్నారు .అంతేగాక ఓటు బ్యాంకు రాజకీయాలకు కోసం గత ప్రభుత్వం హయాంలో కూడా కృషి బైపాస్ రోడ్డు కి ఎదురుగా  ఉన్న స్థలం క్రిస్టియన్ భవనకు హడావుడిగా ఏ జీవోలు లేకుండా స్థలం కేటాయించడం జరిగిందని, దాన్ని కూడా రద్దు చేయాలని వారన్నారు. మరి కేవలం ముస్లింలు ,క్రిస్టియన్ భవనాలకు ఎకరాలు ఎకరాలు భూములు కేటాయించకుంటూ పోతే మరి హిందువులకు  కూడా భూములు కేటాయిస్తారా అని ప్రశ్నించారు .కాబట్టి ఈ రెండు  విషయాల్లో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఈ నిర్ణయాలను విరమించుకోవాలన్నారు .లేని పక్షంలో ప్రజల పక్షాన ఉద్యమం చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు ,సుదర్శన్ మిశ్రా ,మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రహంతుల్లా , పట్టణ ఉపాధ్యక్షులు మేరుగు శేషగిరిరావు , పట్టణ ప్రధాన కార్యదర్శి కార్తీక్, యువ నాయకులు మంద శివ,గణేష్,రుద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మొక్క ప్రాణం పోతే నా ప్రాణం పోయినట్టే.వనజీవి రామయ్య



పెనుబల్లి అక్టోబర్ 5 ప్రజా జ్యోతి : పెనుబల్లి మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో శనివారం నిర్వహించిన వృక్షో రక్షతి రక్షితః కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనజీవి రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు మన సంస్కృతి ప్రకృతితో మమేకమైనదని, మన పూజా విధానాలను పరిశీలిస్తే లేక పురాణా లను పట్టించితే ప్రకృతికి మనకు మధ్య గల అవినాభావ సంబంధాన్ని తేటతెల్లం చేస్తుంది. మొక్కలు నాటడం వల్ల అవి వృక్షాలుగా మారి మానవాళి వదిలిన కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకొని, మనకు ఆక్సిజన్ ను వృక్షాలు అందిస్తాయి. అంతేకాక మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయి అంటే చెట్లు మనకు నీడని ఇస్తాయి. అలాగే పండ్లు, పూలు, వేర్లు, ఆకులు ఇలా చెట్టు యొక్క అన్ని భాగాలు కూడా మనకు ఉపయోగపడతాయి. అంతేకాకుండా ప్రకృతిలో లభించే ప్రతి మొక్క మనకు ఆరోగ్యాన్ని చేకూరుస్తుంది. చెట్ల పెంపకంతో ప్రకృతి రక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకో వాలని అన్నారు. ప్రస్తుతం పర్యా వరణం అతలాకుతలం అవుతు ంది. అడవులు అత్యధికంగా ఉన్న మన దేశంలోనే అడవులను నరికి వేస్తున్నారు. దీంతో అడవులు తరిగిపోతున్నాయి. అభివృద్ధి పేరిట ప్రాణాధారమైన పచ్చటి వృక్షాలను కొట్టేస్తే, వర్షపు నీరు భూమికి చేరదు. తత్ఫలీతంగా త్రాగునీరు, జీవితాధారమైన తిండి, పీల్చుటకు స్వచ్ఛమైన గాలి కరువై భూమిపై ఉన్న జీవులన్నీ అంతరించిపోతాయి. ఇటువంటి అఘాయిత్యాల వలన భూమిపై ఉష్ణోగ్రత పెరిగిపోయి మరికొద్ది సంవత్సరాలలో పృద్వి ఉనికికే ప్రమాదం సంభవించనున్నది అని శాస్త్రవేత్తలు పదేపదే హెచ్చరిస్తున్నారు. కాబట్టి వృక్ష సంపద పరిరక్షణే దేయంగా భూలోకంలోని మానవులందరూ తలా ఒక మొక్కని నాటి, రోజు ఆ మొక్కకి నీరు పోసి దానిని ప్రాణ సమానంగా పరిరక్షించడమే ప్రధాన కర్తవ్యం భావించాలి. అప్పుడే భూమి తిరిగి నందనవనంగా మారగలదు. అంతేకాకుండా మొక్క ప్రాణం పోతే నా ప్రాణం పోయినట్టే అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ సంరక్షణ అధికారులు, కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్ డి. యూసుఫ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రత్నాకర్, ప్రవీణ్, తిరుమలయ్య, కాసరావు, భాస్కర్ రావు, శేషగిరిరావు, నాగేశ్వరరావు, దుర్గ, విద్యార్థి,విద్యార్థినీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న పిండిపూలు గ్రామంలో జరిగే సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి




## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు

పాలేరు అక్టోబర్ 5 ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో పిండిపూలు గ్రామంలో సిపిఎం మండల మహాసభలో అత్యంత ఉత్సాహపూరిత తంగా నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. పిండి పూలు గ్రామంలో కార్యకర్తల సమావేశంలో అని పిలుపునిచ్చారు.ఈసందర్భంగా శ్రీను మాట్లాడుతూ గత 20 రోజులుగా తిరుమలాయపాలెం మండలంలో 24 గ్రామ శాఖలను మహాసభలు నిర్మించుకొని గ్రామాలలో కొత్తగా కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క సందర్భంగా గ్రామాల్లో అమరవీరుల స్థూపాలకు రంగులు వేస్తూ తోరణాలు అలంకరిస్తూ జండాలు ఎగరేస్తూ ప్రదర్శనలు గ్రూప్ మీటింగ్ ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టి గ్రామ మహాసభలో ఉత్సాహపురిత వాతావరణంలో పూర్తి చేయడం జరిగింది. అనంతరం ఈనెల 27వ తారీఖున తిరుమల పాలెం మండలం పిండి పూలు గ్రామంలో పార్టీ ఉద్యమ పరిస్థితిపై చర్చించి జరిగిన పోరాటాలు ప్రజలకు జరిగిన ప్రయోజనాలు అనేక విషయాలపై చర్చించి పార్టీ ముందు తీసుకోవడం కోసం భవిష్యత్తు విహెూరాచన చేసి ఉద్యమాన్ని ముందు తీసుకోవడం కోసం ఈ యొక్క మహాసభలో చర్చిస్తున్నట్లు యొక్క మహాసభకు 300 మంది డెలిగేటు హాజరవుతున్నట్లు మహాసభలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అందరూ కూడా పాల్గొంటారని ఈ యొక్క సందర్భంగా ఎర్రజెండా కవాతు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున యొక్క కార్యకర్తలు అందరూ ఈ యొక్క మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు తుళ్లూరు నాగేశ్వరరావు, పద్మనాభుల సుధాకర్, శాఖా కార్యదర్శి దొడ్డ లింగస్వామి, పప్పుల ఉపేందర్ ,పప్పుల ప్రసాద్ ,మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, మండల నాయకుడు వెంకినాటి వెంకట్రావు, దాసరి మహేందర్, కాంపాటి బాబురావు, దొండేటి నిర్మల్ రావు ,రామనబోయిన రవి పిట్ల పాపారావు, మడికంటి వెంకన్న, చావుగాని ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పడి పెరుగుతున్న టామాటా, ఉల్లి

**హైదరాబాద్ :** టమాటా ధరలు ఒక్కసారిగా సెంచరీ కొట్టేస్తోంది. ఎక్కడ చూసీన 80 రూపాయ కంటే తక్కువకు కిలో టమాటా దొరకడం లేదు. నిన్న మొన్నటి వరకు 50రూపాయల్లోపు ధర పలికే టమాటా ఇప్పుడు ఒక్కసారిగా డబుల్ అయిపోయింది. కొనేందుకు వెళ్తున్న వినియోగదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉన్న వాటినోత సరిపెట్టుకుంటున్నారు. అసలే పండగ సీజన్ ఆపై ధర పెరిగిపోవడంతో ఏం తినాలని వాపోతున్నారు. టమాటా లేనిదే దాదాపు ఎవరింట్లో కూడా వంట పూర్తి కాదు. వెజ్ ఆర్ నాన్‌వెజ్ ఏం వండినా టమాటా ఉంటే ఆ వంటకానికి అదనపు రుచి వస్తుంది. కుటుంబా నికి సరిపడేలా వంటకం పూర్తి అవుతుంది.ఇప్పుడు టమాటో వందకు చేరుకోవడంతో వినియోగదారులు ప్రత్యామ్నాయాలు చూసుకుంటున్నారు. కొందరు చింతపండును వినియోగిస్తుంటే మరికొందరు నిమ్మకాయలతో సరిపెట్టుకుంటున్నారు. ఈ మధ్యకాలం లో వాతావరణ పరిస్థితులకు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పంటలు బాగా దెబ్బతిన్నా యి.